నిర్ణీత గడువులోగా గృహనిర్మాణ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : నిర్ణీత గడువులోగా గృహ నిర్మాణ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో పేదలైన సొంత స్థానం కలిగి గృహ నిర్మాణం చేసుకునే లబ్ధిదారులు నిర్ణయించు సమయం సమీపిస్తున్న తరుణంలో సంబంధిత అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బుక్స్ హౌస్ విజ్ఞాన గని

పట్టణ సీఐ కటకం సతీష్‌కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : నేటి యువతీ యువకులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం బయట విశాలాంధ్ర సంచార వాహనం గ్రంథాలయాన్ని. పట్టణ సీఐ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కటకం సతీష్ కుమార్ మాట్లాడుతూ మన బొబ్బిలి పట్టణంలో విశాలాంధ్ర సంచార గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విజ్ఞానం పెంపొందించడంలో విశాలాంధ్ర విజ్ఞానపు గని కొనియాడారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సోషల్ మీడియా యువతను విజ్ఞానం వైపు కాకుండా అశ్లీలం, అజ్ఞానం వైపు నడిపిస్తుందన్నారు. పుస్తకాలు

చదవడం అలవాటు చేసుకుంటే నేటి సమాజంపట్ల, మహిళల పట్ల, పెద్దలపట్ల మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి ఉపయోగపడే అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర సీనియర్ పాత్రికేయులు. రేఖ తవుడు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ బొబ్బిలి నియోజకవర్గం కార్యదర్శి గర్భాపు రమేష్. ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ కార్యదర్శి బి శ్రావణ్ కుమార్. ఏఐటీయూసీ. సిపిఐ నాయకులు వై.బాబ్జి, కే.సత్యనారాయణ, ఎస్.సూరి, పలువురు విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది అభిమానులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి రూ.10వేలు ఆర్థిక సాయం

ఉదారత చాటుకున్న జాకేరు సర్పంచ్ దంపతులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని జాకేరు గ్రామానికి చెందిన మండే రవి సుజాతల కుమారుడు కిరణ్(6) క్యాన్సర్ వ్యాధికి గురై విశాఖ కేజీహెచ్‌లో చేరి వైద్యం పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జాకేరు గ్రామ సర్పంచ్ దంపతుల బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడులు విశాఖ కేజీహెచ్‌కి వెళ్లి తనవంతు సాయం రూ.10వేలు ఆర్థిక సహాయం చేసి మరోసారి తన ఉదారత చాటుకున్నారు. అలాగే అక్కడ వైద్యులతో మాట్లాడగా తనిఖీ రిపోర్టులన్నీ హైదరాబాదు ప్రత్యేక వైద్యులకు పంపించడం జరుగుతుందని చెప్పి వైద్యం నిమిత్తం ఆపరేషన్కు రూ.4లక్షల పైగా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారన్నారు.ఎముక క్యాన్సర్ కాబట్టి ఏఎముకకు క్యాన్సర్ తగిలిందో ఆ ఎముకను తొలగించి రాడ్డు వేయవలసి ఉందని డాక్టర్లు తెలపగా కిరణ్ కుటుంబం నిరుపేదలు కావడంతో వారిని ఓదారుస్తూ తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేయడంతో పాటు దాతల సహకారంతో బాలుడికి క్యాన్సర్ నుండి ప్రాణాపాయం లేకుండా తప్పించాలని సదుద్దేశంతో దాతల సహకారం అందించాలని, అలాగే తల్లిదండ్రుల కోరిక మేరకు ఫోన్ పే నెంబర్:9866394797 కు దాతల ఆర్థిక సహాయం చేయాలని కిరణ్ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-రాజాం : రాజాం పురపాలక సంఘం పరిధిలోగల పాలకొండ రోడ్‌లో గల మెయిన్ పైప్ లైన్, డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ పాడైనది. సదరు పైప్ లైన్‌కు మరమ్మత్తు పనులు చేపట్టటం జరుగుచున్నది. సదరు మరమ్మత్తు పనుల దృష్ట్యా నేడు అనగా తేదీ:13-02-2025 న రాజాం పురపాలక సంఘం పరిధిలో మంచి నీటి సరఫరా నిలుపుదల చేయడం జరిగినది. సదరు మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే యధావిధిగా మంచి నీటి సరఫరా జరుగును అని మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు.

దీర్ఘకాలంగా అద్దె బకాయిలు ఉన్న దుకాణాలకు తాళాలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : దీర్ఘకాలంగా అద్దె బకాయిలు ఉన్న దుకాణాలను ఈరోజు రెవెన్యూ విభాగం మూసి వేసి తాళాలు వేశారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో చాలా కాలంగా అద్దె బకాయిలు ఉన్నవాటికి రెడ్ నోటీసులు జారీ చేసినప్పటికీ అద్దెలు చెల్లించకపోవడంతో బుధవారం దుకాణాలను మూసివేసి తాళాలు వేశారు. మొత్తం 7 దుకాణాలను మూసివేసినట్లు కమీషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఇప్పటికైనా సకాలంలో అద్దెలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో అపరాధ రుసుములతో అద్దెలు వసూలు చేయబడతాయని తెలిపారు. ఈమధ్య 15 షాపులను సీజ్ చేశామని వారిలో 5 షాపులు అద్దెలు చెల్లించడంతో తిరిగి తాళాలను ఇచ్చి దుకాణాలు తెరిపించిమని చెప్పారు. వాస్తవానికి అద్దెబకాయలు ఒక నెల కన్నా మించి ఉన్నట్లయితే అట్టి దుకాణాలను జీవో ఎంఎస్ నెంబర్ 56 ప్రకారం లీజును రద్దు చేసే అధికారం నగరపాలక సంస్థకు ఉన్నదని తెలిపారు. తదుపరి బహిరంగ వేలం ద్వారా ఇతరులకు కేటాయించే అవకాశం కూడా ఉందన్నారు. కావున ఏ నెల బకాయి లేకుండా ప్రతినెల అద్దెలు చెల్లించుకోవాలని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మను గెలిపించండి

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల

విశాలాంధ్ర-వంగర : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పాకలపాటి రఘు వర్మను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల కోరారు. బుధవారం మండలం అరసాడ, వంగర, మద్దివలస సీతారామపురం ఉన్నత పాఠశాలలు, కస్తూరిభ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం జరిపి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీతి,నిజాయితీకి కట్టుబడి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తున్న వ్యక్తి రఘువర్మ అన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాటం చేసి శాసనమండలిలో సమస్యలను నిర్భయంగా తెలిజెప్పిన వ్యక్తి ని మరలా గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. కరోనా బారినపడి అనేకమంది ఉపాధ్యాయులు చనిపోయిన సందర్భంలో వారి కుటుంబాలను కలిసి బొరోసాను కల్పించి, కారుణ్య నియామకాలు తొందరగా జరిగేలా కృషి చేసారన్నారు. గత 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను పరిష్కరించటంలో ఏపీటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తున్నాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ శ్రీకాకుళం, విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్, షేక్ భుఖారి బాబు, ప్రధాన కార్యదర్శి పాలతేరు శ్రీనివాసరావు, నాయకులు మురపాక వెంకటరమణ, లంక రామకృష్ణ, వై.సీతంనాయుడు, ఎం. సత్యం నాయుడు, పాలవలస శ్రీరాములు నాయుడు, గుంటక వాసు, భుగత ఉమామహేశ్వరరావు, జి.ఠాగూర్, వై.రామకృష్ణ, పి శ్రీకర్, ముగడ రాము తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామలను ఐటీడీఏ పరిధిలో చేర్చాలి

గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని గిరిజన గ్రామలను ఐటిడిఎ పరిధిలో చేర్చి గిరిపుత్రుల హక్కులు, చట్టాలకు రక్షణ కల్పించాలని బుధవారం స్థానిక గిరిజన సంఘం నాయకులు తాసిల్దార్ అరుణకుమారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలను ఐటీడీఏ పరిధిలో చేర్చాలని, గిరిపుత్రుల హక్కులకు, చట్టాలకు రక్షణకల్పించాలని, గిరిజనజాతుల అస్తిత్వాన్ని కాపాడాలని విద్య, వైద్యం జీవనప్రమాణాలను మెరుగుపరచి గిరిజనుల నివాస ప్రాంతాల్లో మినీ వైద్యశాలలో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అంగన్వాడి సెంటర్లు ఏర్పాటు చేయాలని, గిరిజనులు ఉత్పత్తులను జీసీసీ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించాలని ఇప్పటికైనా పాలకులు ఈ ప్రాంత గిరిజనులందరినీ ఐటిడి పరిధిలో చేర్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దిల రమణ, ఎస్ అర్జున్,జి సన్యాసిరావు, కె.అరుణ్‌కుమార్, గిరిజన సంఘం దారపర్తి పంచాయతీ సర్పంచ్ సన్యాసిరావు, జి సత్యనారాయణ, జి.నాయుడు, ఎస్.రాము, జి సన్యాసిరావు, జి సాంబ, ఎం నాగేశ్వరరావు, వి బిసు, జి రాధ, జీ చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన వంగర వాసి

96.4 మార్కులు సాధించిన పాలవలస పవన్ తేజ

విశాలాంధ్ర-వంగర : జేఈఈ మెయిన్స్‌లో వంగర మండల వాసి సత్తా చాటాడు. వంగర మండలంలో శివ్వాం గ్రామానికి చెందిన ఉదియాన మురళీ కృష్ణారావు మానవుడు పాలవలస పవన్ తేజ జేఈఈ మెయిన్స్‌లో 96.4 మార్కులు సాధించారు. పాలవలస భాస్కరరావు, స్వప్న కుమారి రెండవ కుమారుడైన పవన్ తేజ మెయిన్స్‌లో మంచి ర్యాంక్ సాధించారు. జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన పవన్ తేజ మంచి మార్కులు సాధించినందుకు పలువురు పవన్ తేజ ను అభినందించారు. ఉద్యోగ రీత్యా పవన్ తేజ తల్లిదండ్రులు బెంగులూరులో ఉంటున్నారు.

పాఠశాల విలీన ప్రతిపాదనను నిలుపుదల చేయండి

ఎమ్మెల్యేకు గ్రామస్థుల వినతి

విశాలాంధ్ర- తెర్లాం : మండలంలో పూనువలస గ్రామ ప్రజలు బొబ్బిలి ఎమ్మెల్యేకి బుధవారం దరఖాస్తు అందజేశారు. ఐదు గ్రామాలకు పంచాయితీ కేంద్రం అయిన పూణువలస గ్రామంలో గల పాఠశాలను 1985వ సంవత్సరంలో స్థాపించడం జరిగిందని, రీస్ట్రక్చరింగ్ ఆఫ్ స్కూల్స్‌లో భాగంగా మా పాఠశాల యందు విద్యార్థులు తక్కువగా ఉండడంతో, పాఠశాలను సమీప పాఠశాల యందు విలీనం చేస్తారన్న సమాచారం తెలిసిందని, సమీప ఊరి పాఠశాలకు చేరుకొనుటకు విద్యార్థులు స్మశాన వాటికలు, మామిడి తోటలు, గెడ్డను దాటవలసి ఉండడంతో, పిల్లలను పంపుటకు తల్లిదండ్రులు భయపడు తున్నారని తెలిపారు. ఈ విలీనం జరిగితే అత్యంత నిరుపేద కుటుంబాల విద్యార్థులు డ్రాపౌట్ అయ్యే అవకాశం ఉందని, గ్రామస్థులపై దయతలచి విలీన ప్రతిపాదనను నిలుపుదల చేయగలరని పూనివలస గ్రామ ప్రజలు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీ ఎస్ కె కె రంగారావుకి వినతిపత్రం అందజేశారు.

సివిల్ సప్లై ఉప తహశీల్దార్ దాడుల్లో రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల తేదీ 11 రాత్రి 10 గంటల సమయంలో పిరిడి గ్రామంలో రేపాక రామారావు కిరాణా షాప్‌లో ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ఫోర్టి ఫైడ్ పిడిఎస్ బియ్యం నిల్వలు ఉన్నాయని వచ్చిన సమాచారం మేరకు ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణకుమార్ తెర్లాం సివిల్ సప్లై ఉప తహశీల్దార్ స్వర్ణలతలు ఉమ్మడిగా కిరాణాషాప్ వద్దకు వెళ్లి పరిశీలన చేయగా అక్కడ 25 ప్లాస్టిక్ సంచులలో 12.30 కేజీలు గల పీడీఎస్ బియ్యమును గుర్తించి స్వాధీనం చేసుకొని 6ఎ కేసు నమోదు చేసినట్లు విలేకరులకు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యమును పిరిడి గ్రామ చౌక ధరల దుఖానాదారునకు అప్పగింతలు చేసినట్లు సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్ వి తెలిపారు. ఈసందర్భంగా సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయికృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అమ్మకాలు చేయడం కొనుగోలు చేయడం చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

అబాకస్ పరీక్షలో శ్రీలక్ష్మీ గణపతి పాఠశాల విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయవాడలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్ష పోటీలు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 150 పాఠశాలల నుండి 600మంది విద్యార్థులు పాల్గొన్నారని, దీనిలో పట్టణంలో కేఎల్ పురం వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల. విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ జి. పద్మజరాజు బుధవారం తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్. దివ్య రాష్ట్రస్థాయి అబాకస పరీక్షలో 3వ స్థానంలో ప్రతిభ కనబరిచిందన్నారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండే అత్యుత్తమ విద్య అభ్యసించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రహదారులను ఆక్రమించి ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోము

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రహదారులను ఆక్రమించి ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగించే చర్యలను ఉపేక్షించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. బుధవారం డివిజన్ పర్యటనలో భాగంగా 20వ డివిజన్లో ఆయన పర్యటించారు. డాక్టర్ బిసెంట్ స్కూల్ నుండి ప్రారంభమైన పర్యటనలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేశారు.తాగునీటిని వృధా చేయరాదని ప్రజలకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సూచించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని సాధ్యమైన పనులను అక్కడికక్కడే పరిష్కరించారు. తాగునీరు వృధాగా పోతున్న విషయాన్ని గమనించి, నీటిని వృధా చేయరాదని మహిళలకు సూచించారు. ప్రతి కొళాయికి ఆన్ ఆఫ్ స్విచ్ లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. తాగునీరు సరఫరా నిర్వహణ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడినదని కావున అవసరమైన నీటిని మాత్రమే వినియోగించుకోవాలని చెప్పారు. ఎండాకాలంలో నీటి ఎద్దడికి గురికాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, అయినా ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. అలాగే రహదారులను ఆక్రమించి బడ్డీ కొట్లు ఉండరాదని స్పష్టం చేశారు. టిఫిన్ దుకాణాలు, తోపుడు బళ్ళు ఉండడానికి గమనించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజా రవాణాకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి చర్యలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. టిఫిన్ దుకాణాలు, హోటళ్లలో తప్పనిసరిగా గ్యాస్ ఆధారంగానే వంటలు నిర్వహించాలని సూచించారు. పొగలు వెదజల్లే కట్టెల పొయ్యిలతో వంటలు చేయరాదని తెలిపారు. పర్యటన అనంతరం అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు. అన్నాక్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాల నాణ్యత గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ఉపాధి హామీ పిఓ సురేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఉపాధి హామీ కూలీలు పనులు చేసే ప్రాంతంలో వడదెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి ఉపాధి హామీ పిఓ ఎంపీడీవో, ఐ. సురేష్ అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి మండలం అలజంగి, చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన తన బృందంతో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన మాట్లాడుతూ రానున్నది ఎండాకాలం కావున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 6 గంటల మధ్యలో పనులను ప్రారంభించాలని, ఉదయం పూట పనులను పదిన్నర సమయానికి ముగించాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు, నిర్దేశిత కొలతల ప్రకారం పనులు పూర్తికాకపోతే రెండవ పూట మధ్యాహ్న 3:30 నుండి సాయంత్రం 5:30 లోపు కూలీలు పనులను పూర్తి చేసి ఎండలకు దొరక్కుండా వడదెబ్బ నుండి తప్పించుకోవాలని ఆయన హితువు పలికారు. 1.300/-రోజువారీ కూలీ వచ్చేటట్లు కొలతలు ప్రకారం కూలీలు పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రత్యేకించి పనులు జరిగే ప్రాంతంలో ఇటువంటి బినామీ మస్తరులకు గాని, పనికి హాజరు కాని వారి పేర్లను గాని నమోదు చేయకూడదు అన్నారు. జాబు కార్డు కలిగిన మండలంలో గల వేతనాదార్లంతా పనిలోనికి రావాలని, ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ ఆది బాబు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ గెల టన్ను ధర రూ. 20,050

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ గెల టన్ను ధర జనవరి, 2025 మాసమునకు రూ.20,050/-లుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా ఉద్యాన అధికారి ఎ.వి.యస్.వి. జమదగ్ని తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోగల ఆయిల్ పామ్ కంపెనీలకు రైతులు సరఫరా చేసిన ఆయిల్ పామ్ గెలలకు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి, ధరకు చెల్లింపులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కంపెనీల యాజమాన్యాలను కోరారు. ఈ విషయాన్ని ఆయిల్ పామ్ రైతులు గమనించాలన్నారు. నీటి సదుపాయం ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపాలని, ఆయిల్ పామ్ మొక్కలకు 100% రాయితీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు ఆయిల్ పామ్ పంట నిర్వహణ కొరకు హెక్టారుకు రూ.5,250/- రాయితీ చొప్పున నాటిన మొదటి నాలుగు సంవత్సరములు రైతులకు అందజెస్తామన్నారు. ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటల నిర్వహణ కొరకు హెక్టారుకు రూ.5,250/- రాయితీ చొప్పున నాటిన మొదటి నాలుగు సంవత్సరములు రైతులకు అందజేస్తామన్నారు. తగు సమాచారం కొరకు మీ సంబందిత రైతు సేవ కేంద్ర సిబ్బంది, ఉద్యాన అధికారులను సంప్రదించగలరని పేర్కొన్నారు.

ఘనంగా 3వ రోజు క్రీడా సాంస్కృతిక పోటీలు

విశాలాంధ్ర-గరివిడి : స్థానిక పశు వైద్యకళాశాలలో 12వ రాష్ట్ర స్థాయి అంతర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలల 3వ రోజు క్రీడా సాంస్కృతిక పోటీల్లో భాగంగా 12-02-2025న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలు వివిధ క్రీడలలో పాల్గొనగా, వాటిలో కొన్ని విజయం సాధించగా మరికొన్ని కళాశాలలు రన్నర్స్‌గా నిలిచాయి. బాలురు విభాగంలో వాలీబాల్ పోటీల్లో రామచంద్రాపురం కళాశాల విజయం సాధించగా గరివిడి కళాశాల రన్నర్‌గా నిలిచింది. బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో మడకశిర కళాశాల విజయం సాధించగా రామచంద్రాపురం కళాశాల రన్నర్‌గా నిలిచింది. టేబుల్ టెన్నిస్ పోటీల్లో మడకశిర కళాశాల విజయం సాధించగా రాపూరు కళాశాల రన్నర్‌గా నిలిచింది. కబడ్డీ పోటీల్లో గరివిడి కళాశాల ఫైనల్స్‌కు చేరుకుంది. బాలికల విభాగంలో టెన్నికాయిట్ పోటీల్లో గరివిడి కళాశాల విజయం సాధించగా పలమనేరు కళాశాల రన్నర్‌గా నిలిచింది. ఖోఖో పోటీలలో వెన్నెలవలస కళాశాల మరియు లిరామచంద్రాపురం కళాశాలలి ఫైనల్స్‌కు చేరుకున్నాయి. అంతేకాకుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఫోక్ డాన్స్, సోలో సింగింగ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల యాజమాన్యాన్ని, ప్రేక్షకులను అలరించారు.

సీతంలో కిక్కెర్ టెక్నాలజీ క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో

కిక్కెర్ టెక్నాలజీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో బి.టెక్, ఎమ్.బి.ఎ, బి.బి.ఎ విద్యార్థులు హాజరయ్యారు. వీరికి స్క్రీనింగ్ టెస్ట్, టెక్నికల్, హెచ్.ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించి 20 విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికైన విద్యార్థులకు 3లక్షల ప్యాకేజీతో అవకాశాలు అందజేశారు. ఈ ఎంపిక ప్రక్రియను కిక్కెర్ టెక్నాలజీ సి.ఈ.ఓ తన్వి దామిజా, డైరెక్టర్ సోంనాథ్ దామిజా, హెచ్.ఆర్ నిధి చంద్రవనిషి, టెక్నికల్ మేనేజర్ అభిషేక్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూవిద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయిని వాటికి తగ్గ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని కోరారు. అలాగే కిక్కెర్ టెక్నాలజీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని మంచి అవకాలను కల్పిస్తామని తెలియజేసారు. కార్యక్రమాన్ని ప్లేసెమెంట్స్ ఆఫీసర్, వివిధ విభాగాధిపతుల పర్యవేక్షణలో జరిగాయి.

రీసర్వే భూ క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర-భోగాపురం : రావాడ గ్రామంలో జరుగుతున్నరీ సర్వేను తహసీల్దార్ ఎం.సురేష్ బుధవారం భూ క్షేత స్థాయి పరిశీలన చేసారు. రీసర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా మండలం లో రావాడ గ్రామాన్ని ఎంపికచేసి రీసర్వే చేస్తున్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే ఎలాంటి లోపాలు లేకుండా సర్వే చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతీరోజు ఆరు టీముల ద్వారా సర్వే చేపడుతున్నా మన్నారు. రావాడ గ్రామంలో 1900 వందల ఎకరాలకుగాను సుమారు 500 వందల ఎకరాలు సర్వే చేసినట్టు తెలిపారు. రీసర్వే ఉప తహసీల్దార్ రవి, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలలో పశు వైద్య చికిత్సాలయాన్ని డాక్టర్ వై.వి రమణ, జాయింట్ డైరెక్టర్, పశు సంవర్ధక శాఖను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా 21 ఎస్‌టీ లివస్టాక్ సెన్సస్ త్వరగా పూర్తి చేయాలని డాక్టర్ వై.వి.రమణ, జాయింట్ డైరెక్టర్, పశు సంవర్ధకశాఖ రికార్డులను అన్నింటిని పూర్తిగా తనిఖీ చేసియున్నారు. అంతేకాకుండా అర్హులైన రైతులందరికి పశుకిసాన్ క్రెడిట్ కార్డ్స్ అందించాలని, రానున్న వేసవి కాలంలో పశు సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియ జేయాలనీ సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరు 10 సెంట్లు నుంచి 50 సెంట్లు వరకు గడ్డి పెంచుకోవచ్చని సూచించారు. సోమలింగా పురంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేశీయ గోశాలల్లో ఉన్న ఆవులను అన్నింటిని సందర్శించి, పాల పోటీలు గురించి వివరించి యున్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యధి కారిణి డాక్టర్ సిహెచ్.హైమావతి పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో ఎం.ఎస్.పి.ల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో పని చేస్తున్న మహిళా సంరక్షణ పోలీసుల సేవలను క్షేత్ర స్థాయిలో వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యలను ఎంఎస్‌పిల సహకారంతో గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ/వార్డు పరిధిలోకి కొత్తగా వచ్చే వ్యక్తులను గుర్తించాలని, వారు ఏ ప్రాంతం వారు, ఎందుకు, ఎక్కడ నుండి వచ్చింది ఎంఎస్‌పిల సహకారంతో తెలుసుకోవాలన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రజలకు సైబర్ మోసాలు, మహిళా రక్షణకు అండగా ఉండే చట్టాలు, రహదారి భద్రత, మహిళా భద్రత పట్ల, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను, సంకల్పం వంటి కార్యక్రమాల క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వారంలో ఒకసారి ఎం ఎస్ పి తో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు సమావేశం నిర్వహించి, క్షేత్ర స్థాయిలో విషయాలు గురించి అడిగి తెలుసుకోవాలని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, గ్రామాల్లో, వార్డుల్లో సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ప్రజలు ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని ఎం.ఎస్.పి లకు ఆదేశించాలన్నారు.ఎంఎస్పీల సేవలను క్షేత్ర స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పోలీసులకు తెలియకుండా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు సమాచారం సేకరించి, వివాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో డ్రైన్‌లో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాజాం : రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని దుకాణాల వెనుక ఉన్న డ్రైన్ లో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. మెరకముడిదాం మండలం రామయవలస గ్రామానికి చెందిన మజ్జి రామకృష్ణ (34) తండ్రి సీతయ్య గా పోలీసులు గుర్తించారు. బుధవారం తెల్లవారేసరికి కాల్వలో మృతదేహం ఉన్న సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సిఐ. కె.అశోక్ కుమార్ ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. అతని జేబులో ఉన్న ఆధార్ కార్డు తో అతని వివరాలు తెలుసుకుని, బంధువులకు సమాచారం ఇచ్చారు. పోస్ట్ మార్టం నిమిత్తం రాజాం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించినా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సిఐ.కె.అశోక్ కుమార్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సెక్టర్ ఆఫీసర్ పరిశీలన

విశాలాంధ్ర-మెరకముడిదాం : ఈనెల 27 న జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 55వ పోలింగ కేంద్రాన్ని సెక్టర్ ఆఫీసర్, పశు సంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వైవి రమణ బుధవారం నాడు పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయ ఓటర్లుకు, సిబ్బందికి తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు మొదలుగు సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, స్థానిక తహసీల్దార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ అజురఫీ జాన్, విఆర్ఓ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల సమైక్య సిబ్బందితో పనిచేయాలి : డిపిఎం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలో గల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల సమైక్య సిబ్బంది కలసి సమన్వయతో పనిచేయాలని విజయనగరం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ యం.ఆనందరావు అన్నారు. బుధవారం వేపాడ స్థానిక మండల సమైక్య కార్యాలయంలో విఓఏలకు ప్రకృతి సిబ్బందికి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం గ్రామస్థాయిలో ఉన్న స్వయం సహాయక సంఘాల ద్వారా జరుగు తుందన్నారు. కావున మండల సమాఖ్య సిబ్బంది మహిళ స్వయంశక్తి సభ్యులందరినీ ప్రకృతి వ్యవసాయంలో భాగస్వాములుగా మార్చడానికి మీవంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.అలాగే వ్యక్తిగత వివరాలు సేకరణ భూమి వివరాల సేకరణలో మీరు కీలక పాత్ర వహించాలని దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంకి సంబంధించి 9సార్వత్రిక సూత్రాలపైన విఓఏ సభ్యులకు గ్రామస్థాయి విఓ ఓబీలయిన అధ్యక్షులకు కూడా పూర్తిస్థాయి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. అలాగే ఏపీఎం సూర్యనారాయణ మాట్లాడుతూ డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేయాలని వారి కుటుంబాలకు అవసరమైన ఉత్పత్తులను మార్కెట్ నుండి కొనడం కాకుండా వారే స్వయంగా వ్యవసాయం ద్వారా పండించాలని కాయగూరలు సొంత వినియోగానికి వినియోగించుకోగా మిగిలిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మరియు పోషణ గురించి,సబల్ ప్రాజెక్టు ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను అలాగే విధివిధానాలను కూడా తెలియజేశారు. మండల స్థాయిలో ఉన్నటువంటి అన్ని డిపార్ట్మెంట్లు కలుపుకొని సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని ముందు తీసుకెళ్లాలని ఈ సమావేశంలో తీర్మానం చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

చీపురుపల్లిలో ఈ-కార్నర్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి

వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీను

విశాలాంధ్ర-చీపురుపల్లి : విజయనగరం జిల్లాలో జిల్లా ప్రధాస కేంద్రం తర్వాత పెద్ద పట్టణమైన చిపురుపల్లి రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రంలో ఈ కార్నర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ను కలిసి ఈ కార్నర్ ఏర్పాటు కొరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి ప్రధాన కేంద్రంలో ఎక్కువ శాతం మంది ఉద్యోగస్తులు వ్యాపారస్తులు వాణిజ్యపరమైన లావాదేవీలను జరుపుతున్నందున చీపురుపల్లి కేంద్రంలో ఈకార్నర్ సేవలు ఎంతైనా అవసరం ఉంటుంది అన్నారు. వ్యాపారం, వాణిజ్య లావాదేవీలతోపాటు ఇక్కడ అనేక ప్రవేట్ బ్యాంకుల సేవలను అనేకమంది వినియోగించుకుంటున్నారు అన్నారు. స్థానికంగా పెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఉండడంతో ఇందులో ఆకౌంట్ హెూల్డర్స్ ఎక్కువగా సేవలు అందిస్తుండడంతో ఈబ్యాంక్ నిత్యం రద్దీగా ఉంటుంది అన్నారు. ఈ బ్యాంకులో ఉద్యోగుల జీతాలతోపాటు, పెన్షనర్స్, వ్యాపారనికి సంబందించిన కరెంటు అకౌంట్స్, రిజిస్ట్రేషన్‌కి సంబందించిన డీడీలు, చలానాలతో నిత్యం బ్యాంకులో బిజీగా ఉంటుంది, అందుకే ప్రజలు అందరికి బ్యాంకు సేవాలు ఇంకా అందుబాటులో ఉంచాలనే ఆలోచనతోనె ఈ కార్నర్ ఏర్పాటు చేయాలని జిల్లా వైస్సార్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జాస్తి వెంకటేశ్వరరావు, బాయ్స్ స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, అంబటి లోకేష్, అఖిల్, పేకాపు ప్రసాద్, వెంకీ, నాగచైతన్య,వినియోగదారులతో కలిసి చీపురుపల్లి బ్రాంచ్ చీఫ్ మేనజర్ వారికీ విజ్ఞాపస పత్రం అందజేశారు.

10 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి

- ఉపాధ్యాయులకు, సత్కారం, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత
- రాష్ట్ర డీపీఆర్‌టీయూ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీను

విశాలాంధ్ర-గుర్ల : మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదబంటుపల్లి పాఠశాలలో గత ఏడాది 5గురు విద్యార్థులు 500 మార్కులుపైగా రావడం, 92 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను రాష్ట్ర డీపీఆర్‌టీయూ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న సదుద్దేశంతో, మరింత ప్రోత్సహించాలని నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా డీపీఆర్‌టీయూ అధ్యక్షులు పువ్వల శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా డీపీఆర్‌టీయూ అధ్యక్షులు కె.దామోదరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంది వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు సీహెచ్.బలరాం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్న కార్యక్రమంలో మంచి ఫలితాలను సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను సత్కరించటంతోపాటు ఈ ఏడాది మంచి మార్కులు తెచ్చుకున్న జి.శరణ్య, సీహెచ్.నందిని, ఆర్.రూప, కె.మణికంఠ లను రాబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో ప్రశంసాపత్రంతో సత్కరించటం జరిగింద న్నారు. అసంతరం ఎస్‌సీఈఆర్‌టీ వారి సూచనలతో రూపొందించబడిన 10వ తరగతి పరీక్షా మెటీరియల్స్ ప్రధానోపాధ్యాయులు ద్వారా అందించడం జరిగిందన్నారు.

నైపుణ్యాభివృద్ధి కోసం ఎంవీజీఆర్ కళాశాల, సి.టీ.టీ.సి మధ్య అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-డెంకాడ: ఎం.వీ.జీ.ఆర్ కళాశాల విద్యార్థుల వరిశ్రమ-నంనిద్ధతను పెంపొందించడానికి బుధవారం మహారాజ్ విజయరామ గజపతి రాజ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎం.వీ.జీ.ఆర్ కళాశాల), సెంట్రల్ టూల్ రూమ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (సిటిటీసి) భువనేశ్వర్, అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకోవడం జరిగింది. విద్యార్థులను ఆచరణాత్మక నైపుణ్యంతో సన్నద్ధం చేయడానికి పరిశ్రమ-ఆధారిత నైపుణ్య శిక్షణ, ఇంటర్న్షిప్ అవకాశాలు, సాంకేతిక నిపుణుల శిక్షణా కార్యక్రమాలను అందించడం ఈ అవగాహన ఒప్పందం ముఖ్య లక్ష్యం. ఈ అవగాహన ఒప్పందం ఎం.వీ.జీ.ఆర్ కళాశాల ఫ్యాకల్టీని సిటిటీసి సౌకర్యాల వద్ద అత్యాధునిక పరిశోధన మరియు అభివృద్ధిలో నిమగ్నం చేయడానికి అనుమతిస్తుందని, మరియు ఫ్యాకల్టీ రీసెర్చ్ సబ్బాటికల్స్‌ను కూడా సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యంలో పోటీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం, పేటెంట్ దాఖలు ప్రక్రియలో ఎం.వీ.జీ.ఆర్ కళాశాల అధ్యాపకులకు సహాయం చేయడం, ఆవిష్కరణ, వ్యవస్థాపకతను ప్రోత్సహించడం వంటి నిబంధనలు కూడా ఉన్నాయని తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమానికి రెండు సంస్థల నుండి గౌరవప్రదమైన ప్రతినిధులు హాజరయ్యారు. ఎం.వీ.జీ.ఆర్ కళాశాల డైరెక్టర్ పి ఎస్.. సీతారామరాజు ఒప్పందంపై సంతకం చేయగా, సిటీటీసీకి సీనియర్ ఇంజనీర్, హెడ్ ఏ.ఐ విభాగం డా.రీతు మైతీ, ఎం.వీ.జీ.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.రమేష్, మెకానికల్ విభాగం హెచ్.ఓ.డీ డా.ఎన్.రవికుమార్. ప్రాతినిధ్యం వహించారు. సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన హెచ్ఓడిలు కూడా ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ల నంబర్స్ వ్యవసాయ అధికారిణి పరిశీలన

విశాలాంధ్ర-గరివిడి : రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ను ప్రతీ రైతు పొందాలని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను ఈ నంబర్స్ ద్వారానే అందుతాయని వ్యవసాయ అధికారిని శైలజ అన్నారు. మండలంలో గెద్దపు వలస గ్రామంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకునిరావటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.

రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు: రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, ముస్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 విషయమై విస్తృత అవగాహన సమావేశం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యత పరిపాలనలో ప్రధాన సమస్యలు చట్టము మరింత సమర్థవంతముగా పని చేయుటకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ముఖ్యంగా దరఖాస్తుదారులకు 30 రోజుల్లోగా సమాచారము అందించవలసని.. దరఖాస్తుదారుల ఆపిల్లపై ఏవిధంగా స్పందించవలను సకాలంలో స్పందించిన వారికి ప్రతిరోజు 250 రూపాయలు జరిమానా విధించబడును. అని మొదలగు అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. జిల్లా సమాచార హక్కు చట్టం జిల్లా సమన్వయ కమిటీ మెంబర్ శ్రీ సూర్యరావు మాట్లాడుతూ సమాచార చట్టం ప్రజల అభివృద్ధి సంక్షేమము నిమిత్తము రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా చట్టాన్ని తయారుచేసి అమల్లో దాపరికము పోగొట్టి పారదర్శకత్వంతో ప్రభుత్వంగా యంత్రాంగము పనిచేయాల్సి ఉంటుందని ప్రజలకు మేలు చేసే విధంగా సమాచారం చట్టాన్ని ఉపయోగించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార హక్కు చట్టం కోఆర్డినేషన్ మెంబర్ శ్రీ దొడ్డి సూర్యారావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి. రాధిక, తాటి గోవింద్ తహసిల్దారు, విస్తరణ అధికారి గుడియా జ్ఞానేశ్వరరావు పూసపాటి రేగ మండలంలోని అందరు మండల పరిషత్ సమాచార హక్కు చట్టం పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్, వివిధ శాఖల మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

గుడివాడ పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు,తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది మొదలగునవి పరిశీలించిన అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, చదివించడం రాయించడం, అంకెలు సంఖ్యలు, టేబుల్స్, చతుర్విధ ప్రక్రియలు చేయించడం, వర్కుబుక్స్ మొదలగునవి పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు.

దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జనసంఘ పార్టీ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ విజయనగరం కన్వీనర్ గ్రంథి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పించి కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని ఆచంటి గార్డెన్స్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం. నెల్లిమర్లలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

66వ మహా సూఫీ సుగంధ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే హాజరు

విశాలాంధ్ర-బొబ్బిలి : హజరత్ షరీఫ్ అవుతుల్లా ఖాదర్ వలీ బాబా దైవ స్వరూపులని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. విజయనగరం బాబా మెట్టలో నిర్వహించిన 66వ మహాసూఫీ సుగంధ మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఖాదర్ బాబాను దర్శించుకుని చాధర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఉపాధి పథకం సిబ్బందికి సూచనలు

విశాలాంధ్ర-రాజాం : జాతీయ గ్రామీణ ఉపాధి పనులు నిర్వహణలో సిబ్బంది పలు సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డ్వామా పీడీ శారదాదేవి తెలిపారు. బుధవారం రాజాం మండల పరిషత్ కార్యాలయంలో కస్టర్ల టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంపిడిఓ వి. శ్రీనివాసరావు, ఎపిడి, ఎపిఓ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా విజయనగరం ఆర్టీసీ డిపోలో రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో మెగా రక్త ధాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 20మంది రక్తదాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయసగరం జిల్లా ప్రజా రవాణా అధికారి సి. హెచ్. అప్పలనారాయణ, విజయనగరం డిపో మేనేజరు జే.శ్రీనివాసరావు, విజయనగరం మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సాయికృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెవి వినికిడి పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్ : సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న క్లబ్ నడకమైదానంలో పలువురు బధిరులకు చెవి వినికిడి పరికరాలను, ఎడిషనల్ డైరెక్టర్, దివ్యాంగుల శాఖ విజయనగరం సహకారంతో పంపిణీకార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ గౌరవ సలహాదారులు, ఎలక్ట్ గవర్నర్ ఎ. తిరుపతి రావు మాట్లాడుతూ జ్ఞానేంద్రియాలలో ముఖ్యమైన భాగం చెవులని, వినికిడి శక్తి కోల్పోతే, కళ్ళు కనిపించినా జీవితం సూన్యమని, భగవంతుడు ప్రసాధించిన మన శరీరాన్ని, ముఖ్యంగా ఇంద్రియాలను చాలా జాగ్రత్తగా ఆరోగ్యవంతంగా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ పెద్దలు, అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు, క్లబ్ కోశాధికారి ఆర్.సి.హెచ్.అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు వల్లూరి శ్రీనివాసరావు, క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ, జనార్దన్ మాష్టారు కె.రమేష్, జి.ప్రకాశరావు, వై.నలమహారాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ అన్నారు. బుధవారం చీపురుపల్లి మండల సమాఖ్య సమా వేశం, మండల సమాఖ్య కార్యాలయం నందు సంఘ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంనకు ఏపిడి కే.సావిత్రి, ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, ఏసి బి.బంగారమ్మ హాజరయ్యారు. ఈసమావేశంలో ఏపీడి మాట్లాడుతూ ఈసమావేశంనకు హాజరు అయిన అధ్యక్షులు వివరాలను గ్రామసంఘం వారీగా అడిగి, తప్పనిసరిగా అన్ని గ్రామసంఘాల నుండి అధ్యక్షులు మండల సమాఖ్య సమావేశం నకు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి అని వివరించారు. ఐబీ విషయాలు మెరుగు పర్చుకోవాలని ఈసందర్భంగా ఆదేశించారు. అలాగే ప్రోగ్రాం మేనేజర్ (బ్యాంకు లింకేజీ)రత్నాకర్ మాట్లాడుతూ అంతర్గత అప్పులు ఇప్పించడం, సంఘ నిధి పెంచుకోవడం, మోడల్ స్వయం సహాయక సంఘాలు లు తయారు చేయడం, సంఘాలు పంచసూత్రాలు పాటించడంపైన, విమెన్ లేడ్ పైన, డిజిటల్ ఎంసీపీ ద్వారా బ్యాంకుల నుండి అప్పులు ఇవ్వడం గూర్చి వివరించడం జరిగింది. ఈ మీటింగ్‌కు సీసీలు, ఏపీఎం ఎన్.అప్పలనాయుడు, మండల సమాఖ్య అధ్యక్షులు ఎం.నాగమణి తదితరులు హాజరయ్యారు.

పేరాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో పొలం పిలుస్తుందిలో భాగంగా పేరాపురం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి వీ.టీ రామారావు పాల్గొని ఉన్నారు. రైతులను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ఫామ్ రిజిస్ట్రీ యాప్‌లో నమోదు చేయించుకోవాలని 11 అంకెల గుర్తింపు సంఖ్య అనేది వస్తుందని దానికి అనుగుణంగానే మనకి వ్యవసాయ సంబంధిత పథకాలు ముఖ్యంగా పీఎం కిసాన్ పంట రుణాలు ఇవన్నీ కూడా వర్తింపజేస్తాయని తెలియజేశారు కావున ప్రతి రైతు కూడా రైతు భరోసా కేంద్రం వద్దకి వెళ్లి ఈఫాం రిజిస్టర్రీలో నమోదు చేయించుకోవాలని కోరారు దీనికి సంబంధించి మూడు ఓటిపిలు వస్తాయి కావున ఒక ఆధార్ కి లింక్ చేయబడిన ఫోన్ నెంబర్ ని తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలని కోరారు అలాగే ఎన్పీఎస్ఎస్ యాప్ ప్రతి రైతు కూడా డౌన్లోడ్ చేసుకోవాలని రైతులకి చెప్పారు. ఈ ఎన్పీఎస్ఎస్ యాప్ ద్వారా రైతు తమ పొలంలో ఏదైనా పురుగుగాని లేదా తెగులు కానీ వచ్చిన ఎడల అక్కడే వారి ఫోన్ నుండి ఫోటో తీసిన యెడల వెంటనే దానికి సంబంధించిన రికమండేషన్ అనేది జారీ చేయబడుతుందని కూడా తెలిపి ఉన్నారు అలాగే పిఎం కిసాన్‌లో పెండింగ్ ఈకేవైసీలు ఏమైనా ఉన్నప్పటికీ అవి త్వరగా చేయించుకోవాలని సూచించి ఉన్నారు మైక్రో ఇరిగేషన్ లో ఇప్పుడు సబ్సిడీలో స్ప్రింక్లర్ సెట్‌లు ఉన్నందున మనం రాబోవు కాలంలో నువ్వు పంట వేస్తాం కాబట్టి నువ్వులకి ఈ స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా నీరు కట్టుకున్నట్లయితే మనకి అధిక దిగుబడులు సాధించవచ్చును కాబట్టి అందరూ రైతు సోదరులు కూడా ఈ స్ప్రింక్లర్ లను సబ్సిడీ ద్వారా పొందవచ్చునని అందుకు రైతులు తమ ఆర్ఎస్‌కె సిబ్బంది వద్దకు వెళ్ళినట్లయితే వారి వన్ బి ఆధార్ బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ అలాగే ఒక ఫోటో పట్టుకొని వెళ్లిన యెడల వాళ్ళు రిజిస్ట్రేషన్ చేస్తారని కూడా రైతులకు చెప్పి ఉన్నారు ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ రైతు సోదరులు మండల వ్యవసాయ అధికారి అలాగే వీఐఏ గ్రామ పెద్దలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

శ్రీనుకి ఖలీల్ బాబు సోదరుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బ్రెయిన్‌కి శస్త్ర చికిత్స జరిగి ప్రస్తుతం మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ శనపతి శ్రీనివాస్ రావు పరిస్థితిని జర్నలిస్ట్ జైరాజ్ ద్వారా తెలుసుకున్న ఏటికే (వెలుగు) ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు, ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డాక్టర్ ఎండీ ఖలీ లుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) తన వంతుగా స్పందించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా బిజీగా ఉన్నప్పటికీ, శ్రీను కోసం ఆర్థిక సాయం సేకరిస్తున్న జర్నలిస్ట్ మిత్రులు ఎమ్ ఎమ్ ఎల్ నాయుడు, జి కోటేశ్వరరావు, పివీ శివ ప్రసాద్ , గోవిందరావులను బుధవారం దర్బార్ కి ఆహ్వానించి, శ్రీను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కాంక్షిస్తూ బాబా సన్నిధిలో ప్రార్థన చేస్తామన్నారు. శ్రీను పట్ల తమ మానవత్వాన్ని చూపుతూ, రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని ఖలీల్ బాబు సోదరులైన చీమలపాడు అతావుల్లా బాబా దర్గా, దర్బార్ షరీఫ్ పీఠాధిపతి సజ్జదా నషీన్ మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ బాబా, వాస్తు శిల్పి మొహమ్మద్ జాఫర్ సిద్దిక్ చేతుల మీదుగా అందచేశారు. జర్నలిస్ట్ లపట్ల ఖలీల్ బాబు సోదరులకున్న ఆత్మీయతను గుర్తు చేసుకుంటూ వారికి ఏం ఏం ఎల్ నాయుడు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా కష్టాల్లో ఉన్న శ్రీను కుటుంబానికి అండగా నిలబడాలని నగరంలోని అనేక మంది జర్నలిస్ట్ మిత్రులు తమకు తోచిన ఆర్థిక సాయం అందించడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. అలాగే జర్నలిస్ట్ ల పట్ల అభిమానం ఉన్న మానవతావాదులు కూడా ముందుకు వచ్చి తమ సాయాన్ని అందించాలని నాయుడు కోరారు. తమ ఆర్థిక సాయాన్ని అందించాలనుకునే వారు 8498084052 నెంబర్ కు ఫోన్ పే చేయగలరని సూచించారు.

అదృశ్యమైన బాలిక జాడ గుర్తించిన పోలీసులు

విశాలాంధ్ర-బాడంగి : మండలం రేజేరు గ్రామానికి చెందిన 14 సంవత్సరాల బాలిక గత ఏడాది డిసెంబరు 27న అదృశ్యమైన బాలిక జాడును బాడంగి పోలీసులు కనుగొన్నారు. వాడాద గ్రామానికి చెందిన వెంకట్ రమణ ఈ బాలికను తీసుకుని వెళ్లి లైంగిక దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో బొబ్బిలి ఎస్ టి పి ఓ భాగ్యరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ బాలిక అదృశ్యమైనట్లు గత ఏడాది డిసెంబర్ 27న తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో బాడంగి పోలీస్ స్టేషన్ సిబ్బంది శాఖ చిక్కంగా వ్యవహరించి బాలిక ఆచూకీ కనుగొన్నారు.